ప్రజాశక్తి

ఆదివారం 03 మార్చి 2024 | 8 పేజీలు






ఎన్‌టిఆర్ | కృష్ణా

టిడిపిలోకి ఎంఎల్ఎ వసంత

రాజధానిపై సిఎం జగన్ మాటతప్పారని విమర్శ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణ ప్రసాద్ శనివారం టిడిపిలో చేరారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎంఎల్ఎ వసంతతోపాటు మైలవరం, జి.కొండూరు, కొండపల్లి, రెడ్డిగూడెం, విజయవాడ రూరల్ మండలాలకు చెందిన వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు టిడిపిలో చేరారు. నియోజకవర్గంలోని ఒక ఎంపిపి, ఇద్దరు వైఎస్ ఎంపిపిలు, 12 మంది సర్పంచ్‌లు, ఆరుగురు ఎంపిటిసిలు, ఏడుగురు సొసైటీ అధ్యక్షులు, ఇద్దరు మండలాధ్యక్షులు, నలుగురు కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపిలో చేరినట్లు ప్రచారం జరుగుతోంది. గత రెండు మూడు నెలల నుంచి వసంత వైసిపిని వీడి టిడిపిలోకి వెళుతున్నట్లు ప్రచారం సాగింది. ఈ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఈనెల 1వ తేదీన ఐతవరం గ్రామంలో వసంత మీడియా సమావేశం ఏర్పాటు చేసి టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆయనతోపాటు టిడిపి నుండి మైలవరంలోనే మళ్లీ పోటీ చేసేందుకు ఆ పార్టీ అధిష్టానం హామీ ఇచ్చిందనే ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ




చంద్రబాబు సమక్షంలో టిడిపి చేరిన వసంత

రాష్ట్రాభివద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాజధాని విషయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని, గత ఎన్నికల ముందు తన ఇల్లు, కార్యాలయం రాజధాని ప్రాంతంలోనే కట్టుకుంటున్నానని చెప్పి గెలిచిన అనంతరం మోసం చేశారని విమర్శించారు. నియోజకవర్గ అభివద్ధికి నిధులిస్తానని సీఎం చెప్పారని, ఆనిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివద్ధి పనులకు బిల్లులు రాక నాయకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. టిడిపి - జనసేన కూటమి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి కేశినేని శివనాథ్ (చిన్ని), పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వసంత ఫ్లెక్సీలు దహనం

ఎంఎల్ఎ వసంత టిడిపిలో చేరడంతో ఆయన ఫొటోలు ఉన్న ఫ్లెక్సీలను పలువురు శుక్రవారం రాత్రి చించి వేసి తగలబెట్టారు. టిడిపి తరపున మైలవరం నుండి రెండుసార్లు గెలిచిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు....వసంత టిడిపిలో చేరికను మొదటి నుండీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈనెల 1న శంఖారావం పేరుతో గొల్లపూడిలో కార్యకర్తలు, అభిమానులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తమకు వసంత వద్దు...దేవినేని ఉమానే కావాలంటూ నినాదాలు చేశారు. వసంత టిడిపి తరపున నిలబడితే నోటాకు ఓటు వేస్తామని బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఆయనను ఓడించి తీరుతామని శపథాలు చేశారు.



ఫ్లెక్సీలు దహనం

తుది దశకు రీసర్వే

కొలతల ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో మూడో దశ భూముల రీసర్వే ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ప్లాంటేషన్ మినహా తక్కిన పనులు దాదాపు పూర్తయ్యాయి. భూముల రీసర్వే ప్రక్రియకు అధికారుల కొరత, రెవిన్యూ సిబ్బంది సహకరించకపోవడం, జిల్లా కార్యాలయంలో పర్యవేక్షణకు సరైన సిబ్బంది లేక పోవడం వంటి సమస్యలు వెంటాడుతున్నా వాటిని అధిక మించి ప్రక్రియను కొలిక్కి తీసుకొచ్చారు. జిల్లాలోని 16 మండలాల పరిధిలో 100 గ్రామాల్లో మూడో దశ కింద భూముల రీసర్వేను చేపట్టాలని నిర్ణయించారు. అత్యధికంగా నందిగామ మండలంలో 16, వీరులపాడు మండల పరిధిలో 15 గ్రామాలు, గంపలగూడెం మండలంలో 4 గ్రామాలు, తిరువూరు మండలం పరిధిలో 4, ఏ.కొండూరులో 3, రెడ్డిగూగెంలో 3, విస్సన్నపేటలో 1, జగ్గయ్యపేటలో 8, కంచికర్లలో 2, వత్సవాయిలో9, పెనుగంచిప్రోలులో 5, చందర్లపాడులో 3, మైలవరంలో 7, జికొండూరులో 6, ఇబ్రహీంపట్నం మండలం కింద 8, విజయవాడ రూరల్ మండలం పరిధిలో 8 గ్రామాల చొప్పున భూముల రీసర్వే చేపట్టాలని నిర్ణయించారు. గత అక్టోబరులో మూడో దశ రీసర్వేను చేపట్టారు. మూడు మాసాల్లో 100 గ్రామాల్లో సర్వే కొలతల ప్రక్రియ పూర్తి చేశారు. సరిహద్దు రాళ్లను పాతడం కూడా దాదాపు సగ భాగం పూర్తయింది. ఇప్పటి వరకు ఇప్పటి వరకు 62 శాతం సర్వే రాళ్లను పాతిన సర్వే బృందాలు 13వ నోటిఫికేషన్ల మంజూరు కూడా 94 శాతం పూర్తి చేశాయి. మొదటి దశ కింద నందిగామ, తిరువూరు రెన్యూ డివిజన్ల పరిధిలోని 14 గ్రామాల్లోను, రెండో దశ కింద నందిగామ, విజయవాడ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 15 గ్రామాల్లో భూ సర్వే పనులు చేపట్టారు. సర్వే ప్రక్రియ ఆరంభం నుంచి పలు సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. అయితే తొలి రెండు దశల్లో తక్కువ గ్రామాలు ఉన్నందు వల్ల ఆ సమస్యలు పని మీద పెద్దగా ప్రభావం చూపలేదు. మూడో దశ కింద 100 గ్రామాల్లో భూసర్వే చేట్టాల్సి వచ్చింది. దీంతో ఒక్క సారిగా ఒత్తిడి పెరిగింది. మూడో దశ భూముల రీసర్వే ప్రక్రియను 2023 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని తొలుత నిర్ణయించారు. తర్వాత 2024 జనవరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు పొడిగించింది. సర్వే ప్రక్రియలో రెవెన్యూ సిబ్బంది చాలా కీలకం. వీరి సహకారం లేనిదే గ్రామ సర్వేయర్ల ద్వారా కొలతల ప్రక్రియ ముందుకు సాగదు. ఆది నుంచి క్షేత్ర స్థాయిలో వీరి సహకారం సరిగా లేదు. ప్రభుత్వ పథకాల అమలు, ఇతర సర్వేల పనులు, రెవెన్యూ పనులు, తాజాగా ఎన్నికల పనులను అధికారులు అప్పజెప్పడం వల్ల ఈ సమస్య నెలకొంది. దీంతో జాప్యం నెలకొంది. అయితే రీసర్వే పూర్తయిన భూముల వివరాలను వెబ్‌సైట్ లాగిన్‌లో పొందుపరచాల్సి ఉంది. ఇప్పటి వరకు 47 శాతం గ్రామాలకు చెందిన భూముల వివరాలను అప్‌లోడ్ చేసినట్లు తెలిసింది. అయితే గ్రామ సర్వేయర్లే తమ లాగిన్‌లతోపాటు విలేజ్ సెక్రెటరీ, విఆర్‌వో, తహశీల్దారు, ఆర్‌డిఒ, జాయింట్ కలెక్టర్ లాగిన్లలో వివరాలను అప్‌లోడ్ చేయాల్సి రావడంతో ఆలస్యం నెలకొంటోందని సమాచారం. మరో వారం రోజుల్లో పూర్తి స్థాయిలో సర్వే ప్రక్రియ పనులు పూర్తవుతాయని చెబుతున్నారు.

త్వరలో అందుబాటులోకి రివర్ ఫ్రంట్ పార్క్

స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం రివర్ ఫ్రంట్ పార్కును పరిశీలించారు. కష్ణానదీ తీరాన రిటైనింగ్ వాల్ వెంబడి కష్ణలంకలో కనకదుర్గ వారధి నుంచి పోలీస్‌కాలనీ డిపి స్టేషన్ వరకు విజయవాడ రివర్ ఫ్రంట్ పార్క్ ఎంతో సుందరంగా నిర్మితమవుతోందన్నారు.



జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇస్తున్న ఎపియుడబ్ల్యుజె నేతలు

బ్యాంక్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫి) పిలుపు మేరకు శనివారం వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు విజయవాడలో ధర్నా నిర్వహించారు. తక్షణమే బ్యాంకుల్లోని అన్ని క్యాడర్లలో నియామకాలు చేపట్టాలని, టెంపరరీ, క్యాజువల్ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, ఔట్ సోర్సింగ్ నిలిపి వేయాలని, బ్యాంకుల ప్రయివేటీకరణ ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలని, ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకును రూపొందించి, జాతీయ స్థాయిలో ఒకే గ్రామీణ బ్యాంకును స్థాపించాలని డిమాండు చేస్తూ ఉద్యోగులు ఆందోళనకు పూనుకున్నారు. ఈ ధర్నా శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో బ్యాంకు ఉద్యోగులు భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘ నాయకులు బాలాజీ, సిహెచ్ కళాధర్, సిఐటియు సహాయ కార్యదర్శి ముజఫర్ అహ్మద్, ఎం వి సుధాకర్, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగుల సంఘ నాయకులు కె.ఎన్.వి ప్రసాద్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, మెడికల్ రిప్స్ నాయకులు యువి కష్ణయ్య, ఓ బి సి అసోసియేషన్ నాయకులు డి హరిప్రసాద్ ఈ ధర్నానుద్దేశించి ప్రసంగించారు. బెఫి రాష్ట్ర అధ్యక్షులు సి.వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బెఫి ఆలిండియా జనరల్ కౌన్సిల్ సభ్యులు ఎస్ఎన్ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అజయ్‌కుమార్, నాయకులు జె సుమన్, ఎస్ రంగారావు, సంతోష్ పాల్గొన్నారు.



ధర్నా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు

నేటి నుండి పల్స్‌పోలియో

నగరంలో అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కేవలం "రెండే రెండు పోలియో చుక్కలు"తో అంగవైకల్యాన్ని అరికట్టవచ్చని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈనెల 3, 4, 5 తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్న సందర్భంగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో 2,.48 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యాంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇందుకుగాను 1,008 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.



నాటు సారా తయారీ ప్రాంతాల్లో దాడులు

ప్రజాశక్తి - విసన్నపేట : నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తులను శనివారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్‌పికెవి రామకృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు మైలవరం ఎఇఎస్ జి.భార్గవ అధ్వర్యంలో తిరువూరు ఎస్ఇబి పరిధిలో వెమిరెడ్డిపల్లి తండా నర్మదానగర్ శివారు అటవీప్రాంతంలో తిరువూరు ఎస్ఇబి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారు చేస్తున్న బాణావతు రమేష్ అతని భార్య బాణావతు కల్పన ఇరువురిని అదుపులోనికి తీసుకున్నారు. వారి యొద్ద 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో తిరువూరు ఎస్ఇబి ఎస్ఐలు జె.జగ్గారావు, జి.రఘు బిఎంపిపి ఎస్ఐ ఆరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



నియోజకవర్గ బిసి సంక్షేమ సోషల్ మీడియా కన్వీనర్‌గా వెంకటేష్

పెనుగంచిప్రోలు : నియోజక వర్గ బిసి సంక్షేమ సంఘం సోషల్ మీడియా కన్వీనర్‌గా గ్రామానికి చెందిన నల్లబోతుల వెంకటేష్ నియమితులయ్యారు. విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్‌లో శనివారం జరిగిన బిసిల ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ సభ్యులు జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నల్లబోతుల వెంకటేష్‌ను గుర్తించి జగ్గయ్యపేట నియోజకవర్గ బిసి సంఘం సోషల్ మీడియా కన్వీనర్‌గా నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షులు, బిసి కమిషన్ సభ్యులు ఎన్.మారేష్, చింతల రమేష్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మహిళా బిసి సంఘం అధ్యక్షురాలు బేబీ రాణి, నియోజకవర్గ బిసి సంఘం అధ్యక్షులు కోనూరి ప్రహ్లాద్, యువజన నాయకులు బత్తుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్‌బిఆర్‌సిఇ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల 26వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ టెక్నాలజీలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ భవిష్యత్తును రూపు దిద్దుకోవాలని తద్వారా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. మైలవరం పరిసర ప్రాంత విద్యార్థులకు చదువుకునేందుకు అవకాశం కల్పించిన లక్కిరెడ్డి బాల్రెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బిఆర్‌సి ట్రస్టీ అనిమిరెడ్డి, కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ హరిహరనాథరెడ్డి, గోగులమూడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేస్తున్న వడ్డే శోభనాద్రీశ్వర రావు తదితరులు

ఈ క్రాప్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో 2023 - 24 పంట కాలానికి సంబంధించి ఈ క్రాప్ చేసిన రైతుల జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం శనివారం ఏర్పాటు చేసి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సిహెచ్.భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 1 నుండి 3వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో రబీ 2023- 24 పంట కాలంలో ఈ క్రాప్ చేసిన రైతుల జాబితాను సామాజిక తనిఖీకి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవైనా అభ్యంతరాలుంటే ఆ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ సహాయకులను సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ చేసుకోవటం వలన రైతులకు వరి, మొక్కజొన్న పంట కొనుగోలు, సున్నా వడ్డీ, పంట రుణాలు, ఉచిత పంటల భీమ మరియు పంట నష్టపరిహారం వంటి ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. రైతులు తెలిపిన అభ్యంతరాలను ఈనెల 5వ తేదీ లోపు పరిష్కరించి 8వ తేదీన తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో వి.వరలక్ష్మి వీఆర్‌ఏ ఫణి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిహెచ్. భవానీ



తేనెటీగల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్ కెఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రంలో తేనెటీగల పెంపకం మీద ఆరు రోజులు పాటు గ్రామీణ యువతీ, యువకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తేనెటీగల వర్గీకరణ, తేనెటీగల పెంపకానికి అనువైన మొక్కలు, తేనెటీగలను ఆశించే పురుగులు, తెగుళ్ళ, వాటి ఉత్పత్తులు, పంటలకు తేనెటీగల ఆవశ్యకతను తెలిపారు. శుక్ర, శనివారాల్లో తేనెటీగల పెంపకంపై నిష్ణాతులైన విజయరాయి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.మోహన్‌రావు, ఉండి కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.మోహన్‌రావు పాల్గొని వివిధ అంశాలపై క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కష్ణంరాజు మాట్లాడుతూ మానవాళి మనుగడకు, పంటల ఉత్పత్తికి తేనెటీగల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం నిర్వాహకుడు డాక్టర్. ఎన్.రాజశేఖర్, (సస్యరక్షణ విభాగం), విశ్రాంత అధ్యాపకుడు షేక్. అబ్బాస్ అలీ మరియు కె.వి.కె సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమానికి వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 3న (నేడు) జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఐదు వేలు రూపాయలు శనివారం పట్టణంలోని వాణి ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు చేతుల మీదగా బూచవరం మెడికల్ ఆఫీసర్ ఎన్.అనిల్ కుమార్‌కు, పిపి.యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె.నాగరాణికి ట్రస్ట్ కార్యాలయంలో కొత్రా లక్ష్మిస్రవంతి సమీర్ కుమార్ దంపతుల సహకారంతో చెక్కులు అందజేశారు.

మత్స్యకారులకు గుర్తింపు కార్డులు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో మత్స్యకారులకు సొసైటీ పత్రం, మత్స్యకారుల గుర్తింపు కార్డులను శనివారం జగ్గయ్యపేట శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వేదాద్రి మత్స్యకారుల సొసైటీ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమవుతాయన్నారు. శిలం నాగరాజు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం మరియు వేదాద్రి గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



గుర్తింపు కార్డులు ఇస్తున్న సామినేని

పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి
- నేడు పల్స్ పోలియో



బందరులో ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ గీతాబాయి



పమిడిముక్కలలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్ళ వయస్సులోపు గల చిన్నారులందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈనెల 3,4,5వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం సందర్భంగా ప్రజలను చ్కైతన్యవంతులు చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కలు అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం నుండి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీతాబాయి మాట్లాడుతూ . ప్రస్తుతం పోలియో కేసులు నమోదు కానప్పటికి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం కోనసాగించి పోలియో బారిన పడకుండా రక్షించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కష్ణాజిల్లాలో జీరో టు ఐదు సవంత్సరాల పిల్లలు 1,39180 మంది ఉన్నారన్నారు.జిల్లాలోని అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం జరుగు తుందన్నారు. ఇందుకు గాను జిల్లాలో 1153 బూతులను, 62 మొబైల్ టీమ్లను, 23 ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈ మొత్తము నిర్వహణ కొరకై 4,898 మంది సిబ్బందిని ఉపయోగించడం జరుగుతుందన్నారు.మొదటి రోజు పల్స్ పోలియో బూతు దగ్గర పిల్లలకు వ్యాక్సిన్ వేసి రెండో రోజు, మూడో రోజు బందము గహ సందర్శన ద్వారా పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి వారి ఇంటి దగ్గరే పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు , ఏ ఎన్ ఎం లు,ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : పల్స్ పోలియో పురస్కరించుకొని ఉయ్యూరు పట్టణంలో శనివారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపీచంద్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ మార్చి మూడవ తారీకు జరిగే పల్స్ పోలియో కేంద్రాలకు వెళ్లి ప్రతి ఒక్కరు పల్స్ పోలియో చుక్కలు మందు వేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం, గవర్నమెంట్ హాస్పటల్ చైర్మన్ జంపాన కొండలరావు, ఉయ్యూరు మున్సిపల్ వైస్ చైర్మన్ షోలే సురేష్ బాబు, ఉయ్యూరు మున్సిపల్ వైస్ చైర్మన్ హర్షతునిస బేగం, ఎఎంసి డైరెక్టర్ సద్దాం పాల్గొన్నారు

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమతా అన్నారు. శనివారం మండలంలోని వీరంకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల డాక్టర్ కతోష్, సిహెచ్ఓ రమణి, ఝాన్సీ, కష్ణమోహన్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదపారుపూడి : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంట్రప్రగడ పిహెచ్సి వైద్యాధికారి బి.వి.ఆర్ సందీప్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ పీహెచ్సీ పరిధిలోని గ్రామాలలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సందీప్ మాట్లాడుతూ పోలియో మహమ్మారి రాకుండా పిల్లలను కాపాడుకోవాలని కోరారు. పీహెచ్సీ పరిధిలో 17 బూతులను ఏర్పాటు చేశామని, అంతేకాకుండా బస్టాండ్ రైల్వే స్టేషన్ దగ్గర కూడా పోలియో చుక్కలు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య కష్ణ, సిహెచ్ఓ కే పద్మలత, పిహెచ్ఎన్ టి ఆర్ రాజేశ్వరిదేవి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పెదపారుపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్యసిబ్బంది

ఆర్‌టిసిలో కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి : సిఐటియు



ప్రజాశక్తి - గుడివాడ :ఎపిఎస్ఆర్టీసీలో కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలని ఎపిపిటిడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) గౌరవ అధ్య క్షులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ సిఐటియు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా, అనంతరం సమావేశాన్ని నిర్వహించాలని యూనియన్ నిర్ణయించిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అయినప్పటికీ కార్మికులకు జీతాలు పెరగకపోగా కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమను దోచుకుంటున్నార్నారు. అంతే కాకుండా గత 15 సంవత్సరాలుగా అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నా పరిష్కారం కాలేదన్నారు. కావున ఈ కార్యక్రమాలకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



గాంధీ క్షేత్రంలో చిట్టిబాబు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా చిట్టిబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం జన్మదిన వేడుకలు గాంధీ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మాజీ ఉపసభాపతి మండలి వద్ద ప్రసాద్ ఈ వేడుకల్లో పాల్గొని చిట్టిబాబు చేత కేక్ కట్ చేయించి ఆయనకు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ద ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం సామాజిక సేవలో దివిసీమకే వన్నె తెచ్చి న మంచి వ్యక్తి అని, అన్ని వర్గాల వారికి ఆత్మీయుడుగా గుర్తింపు పొందడంతో పాటు గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్ తో పాటు పెద్ద సంఖ్యలో చిట్టిబాబు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయం రోడ్‌లో చిట్టిబాబు అభిమాని మోటార్ సైకిల్ మెకానిక్ రవి షాపు వద్ద భారీ కేక్ ఏర్పాటు చేసి చిట్టిబాబు చేత కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు మాచవరపు ఆదినారాయణ, బం డే రాఘవ, బచ్చు రఘునాథ్, చెన్ను గాంధీ, మెగావత్ గోపి పాల్గొన్నారు

ఈక్రాప్ నమోదులో తేడాలుంటే అర్జీ పెట్టుకోండి

ప్రజాశక్తి-పెడన : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా అమలు పరుస్తున్న ఈ క్రాఫ్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరమని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని చెన్నూరు, నడుపూరు గ్రామాల్లో రైతుల అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ క్రాఫ్ నమోదులో పొరపాట్లు ఉంటే, ఈ సదస్సుల్లో సరి చేసుకోవచ్చన్నారు. దీనివలన ప్రభుత్వం అందించే అన్ని పరికరాలు, ఎరువులు, పురుగుమందు లాంటివి తక్కువ ధరకే కొనుగోలు చేయుచున్నారు. సర్పంచులు ఉచ్చుల భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు నరసింహారావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాగిత వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ పొట్ల సాముయేలు తదితరులు పాల్గొన్నారు

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలోని 24వ వార్డులోని బొగ్గ బజార్, ఆంజనేయపేట, మేదర్‌బజార్, అరవపేటలలో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలను టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, నాయకులు తదితరులు, పాల్గొన్నారు.



అత్యవసర సేవల విభాగంలోకి 31 శాఖలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా జిల్లాలో అత్యవసర సేవలు అందించే శాఖలను ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 60, క్లాజ్(సి) అనుసరించి, అత్యవసర సేవల విభాగంలో 31 శాఖలను చేర్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

అత్యవసర సేవల విభాగంలో పేర్కొన్న శాఖలు..

1)మెట్రో, 2)రైల్వే ట్రాన్స్పోర్ట్ (ప్యాసింజర్ అండ్ ఫ్రైట్ సర్వీసెస్) సర్వీసెస్ 3) పోలింగ్ కవరేజ్ నిమిత్తం ఎన్నికల సంఘం జారీ చేసిన అధికృత లేఖలు పొందిన మీడియా ప్రతినిధులు, 4) విద్యుత్ శాఖ 5) బిఎస్ఎన్ఎల్ 6) తపాలా శాఖ, 7) దూరదర్శన్ 8)ఆల్ ఇండియా రేడియో 9) రాష్ట్ర మిల్క్ యూనియన్ అండ్ పాల సహకార సంఘాలు 10) వైద్య ఆరోగ్యశాఖ 11) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 12) ఏవియేషన్ 13) రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) 14)అగ్నిమాపక సేవలు 15) ట్రాఫిక్ పోలీస్ 16)అంబులెన్స్ సర్వీసెస్ 17)షిప్పింగ్ 18)ఫైర్ ఫోర్స్ 19)జైల్ 20)ఎక్సైజ్ 21) వాటర్ అథారిటీ 22)ట్రెజరీ సర్వీసెస్ 23)అటవీ శాఖ 24) సమాచార పౌర సంబంధాల శాఖ 25) పోలీస్ శాఖ 26)సివిల్ డిఫెన్స్ మరియు హెూంగార్డ్స్ 27) ఆహార, పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాలు 28)పవర్ 29) ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 30) ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో 31)పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్. వీరందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు విని యోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో ఐపిఎస్ అధికారి

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని డిజిపి కార్యాలయ ఏఐజి అడ్మిన్స్ జి. శ్రీకాంత్ దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం దేవస్థానానికి వచ్చిన శ్రీకాంత్ ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకోగా ఆలయ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాంత్ దంపతులను ఆలయ సూపరిటెండెంట్ బొప్పన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి ఎస్సై కే వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఐపిఎస్ అధికారి శ్రీకాంత్

డిగ్రీ కళాశాలలో తెలుగు భాషపై సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ బాధ్యవేణి ఆధ్వర్యంలో తెలుగు భాషపై, తెలంగాణ ఉద్యమ ప్రభావంపై ఒకరోజు జాతీయ కార్యశాల(వర్క్ షాప్) నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన తార డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రచ్చ సుమతి దేవి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ ఉద్యమ నేపథ్యం భాష సాహిత్యం పై వివరించారు. తెలంగాణ ఉద్యమ దశలు అస్తిత్వవాద ఉద్యమాలు గురించి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ కె వి శాంతకుమారి సినిమా రంగంపై తెలంగాణ ఉద్యమ ప్రభావం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ కళాశాల తెలుగు అధ్యాపకులు ఎన్ శ్రీకాంత్, బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ జి బి ఆనంద్ కుమార్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 18491 మంది విద్యార్ధిని విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 18233 మంది హాజరైనట్లు ఆర్ ఐ ఒ రవికుమార్ తెలిపారు. జనరల్ కేటగిరిలో మొత్తం 17,887 మంది హాజరు కావలసి ఉండగా 17,644 మంది హాజరయ్యారన్నారు. 243 మంది గైర్హాజరయ్యారన్నారు. అలాగే ఒకేషనల్ కు సంబంధించి 604 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 589 మంది హాజరయ్యారన్నారు. 15 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తం 59 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిలో ఆర్ఐఓ 3, డిఈసి మెంబర్లు 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ 15 సెంటర్లు తనిఖీ చేశామని ఆయన వివరించారు.

ఇగ్నోతో విద్యార్థులకు ఉన్నత విద్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఉన్నత విద్యావంతులు కావాలని కోరుకునే ప్రతి విద్యార్థులకూ ఇగ్నో చేరువలో ఉంటుందని అలాంటి అవకాశాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇగ్నోలో ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రానికి సంబంధించి అమరావతి పరిధిలోని రాయపూడిలో జరుగుతున్న శాశ్వత భవన నిర్మాణాలను శనివారం స్వయంగా ఇగ్నో, కేంద్ర ప్రజా పనుల శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ పల్నాడు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాలలో త్వరలో నూతన అధ్యయన కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో మరిన్ని కొత్త కోర్సులను ఆయ అధ్యయన కేంద్రాలలో ప్రవేశ పెట్టనున్నట్లు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసేందుకు దూరవిద్యతో పాటు ఆన్ లైన్‌కోర్సులను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ దోనేపూడి రామాంజనేయ శర్మతో పాటు డాక్టర్ సుమలత, ప్రసాద్ బాబు, బాల చందర్, ఉదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

43వ డివిజన్‌లో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కార్పొరేటర్ కోటి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పశ్చిమ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త షేక్ ఆసిఫ్, నగర మేయర్ రాయిన భాగ్యలక్ష్మి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వీరికి హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎంఎఐజి, హెచ్‌ఐజి కాలనీ డివిజన్ ప్రజలు, మహిళలు స్వాగతం పలికారు. పలువురు పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు, రాష్ట్రచైర్మన్లు రాష్ట్ర డైరెక్టర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం 4.65 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థాన హుండీని శనివారం లెక్కించారు. 32 రోజులకు గానూ రూ.4.65 కోట్లు ఆదాయం వచ్చినట్లు ఆలయాధికారులు తెలిపారు. కానుకల రూపంలో – బంగారం: 848 గ్రాములు, వెండి: 11 కేజీల 000 గ్రాములు యాత్రికులు సమర్పించినట్లు తెలిపారు. విదేశీ కరెన్సీ అమెరికా డాలర్లు 3298, ఓమన్ 4.5 రియాల్స్, యుకె 70 పౌండ్లు, కెనడా – 145 డాలర్లు, ఆస్ట్రేలియా – 110 డాలర్లు, యూరో – 20 యూరోలు, సింగపూర్ – 66 డాలర్లు, మలేషియా– 12 రింగెట్, యుఎఇ– 130 దిర్హమ్స్, కువైట్ – 1.25 దినార్, సౌదీ – 35 రియాల్స్, కతర్ – 3 రియాల్స్ వచ్చినట్లు వివరించారు. హుండీ లెక్కింపులో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు, సహాయ కార్యనిర్వాహణాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.53,502 లు యాత్రికులు చెల్లించుకున్నట్లు చెప్పారు.

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బిల్డింగ్ కార్మికులు శనివారం రెండు సినిమా హాళ్ల సెంటర్లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.వి.భద్రం, మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల వాతావరణం వస్తున్న సమయంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రైనా కార్మికుల్ని, వివిధ తరగతుల ప్రజానీకాన్ని ప్రసన్నం చేసుకుంటారని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాత్రం కార్మికుల్లో సింహభాగంగా ఉన్న 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు అమలవుతున్న సంక్షేమ పథకాలను నిలిపివేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నల్లగొర్ల బద్రి తదితరులు పాల్గొన్నారు.



4 నుండి ఆంధ్రా లయోలాలో జాతీయ స్థాయి సదస్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ నుండి మూడు రోజుల పాటు బయోమెడికల్ మెటీరియల్స్ ప్రాపర్టీస్ అండ్ నావెల్ అప్లికేషన్స్ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ పి.కిషోర్ తెలిపారు. రింగురోడ్డు వద్ద గల కళాశాల ప్రిన్సిపాల్ కాన్ఫరెన్స్ నందు సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈవర్క్‌షాపును ఇండియన్ అకాడమి స్పాన్సర్ చేస్తుందన్నారు. ప్రత్యేకంగా అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్, రీసెర్చి స్థాయిలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పరిశోధనా స్థాయిలను అధారంగా చేసుకుని సదస్సులో నిపుణులు ప్రసంగాలు ఉంటాయన్నారు. బాబా అటామిక్ రీసెర్చి సెంటర్ నుండి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.పి. కొథియాల్, బెంగుళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ శ్రీనివాస నటరాజన్ పాల్గొంటారని తెలిపారు. వీరు కాక వివిధ ప్రాంతాల నుండి ప్రఖ్యాత శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో కళాశాల డైరెక్టర్ ఆఫ్ రీసెర్చి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరావు, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ జి.సహాయ భాస్కరన్ , ఎన్.వీరయ్య, కో ఆర్డినేటర్ సి.హెచ్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల యాజమాన్యం, సిబ్బంది

అర్హులందరికీ పెన్షన్లు విడుదల చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50వ డివిజన్ ప్రాంతంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది నుండి అర్హులైన వద్దులు వితంతు వికలాంగులు పెన్షన్లు గుర్తించి వారికి నిధులు మంజూరు చేయకుండా మోసగించడం అన్యాయమని తెలిపారు. భర్త చనిపోయిన వారి స్థానంలో వెంటనే భార్యకి పెన్షన్ మంజూరు చేసేలా నిబంధనలు మార్చాలని కోరారు. తప్పుడు కారణాలతో ఆపివేసిన పెన్షన్లు పునరుద్ధరించి న్యాయం చేయాలని డిఆమండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ కనీసం 5000 చేయాలన్నారు. ఒక రేషన్ కార్డులో ఒంటరి మహిళ వితంతు వృద్దులు ఉన్నవారికి కూడా పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ఒక నెల పెన్షన్ పొందని వారికి మరుసటి నెలలో కూడా కలిపి ఇచ్చే విధానం అమలు చేయాలన్నారు. పెన్షన్ పంపిణీ వాలంటరీ సచివాలయం సిబ్బంది ద్వారా మాత్రమే చేయించాలి రాజకీయ నాయకుల జోక్యాన్ని నివారించాలి. రాజకీయ నాయకుల చేత పంపిణీ చేయించే సిబ్బంది అధికారులపై చర్యలు తీసుకోవాలి.


పెన్షన్లు ఇస్తున్న సత్యబాబు

పేదలకు అందని ఇళ్లు

ఐదేళ్లలో విజయవాడ నగరంలో పేదలకు ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వకుండా పట్టాల రిజిస్ట్రేషన్ పేరుతో మరొక 10 సంవత్సరాల చుట్టడం అన్యాయమని సత్యబాబు అన్నారు. ఉచితంగా ఇల్లు ఇస్తామని గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన వైసీపీ ప్రభుత్వం. బలవంతంగా లబ్ధిదారులునిబెదిరించి 35000 చొప్పున అప్పులు చేయించి ఏడాదైనా నేటికీ ఇల్లు నిర్మాణం చేయకుండా ప్రజల ఓట్లు కొల్లగొట్టేందుకు పట్టాల రిజిస్ట్రేషన్ తంతుఅన్నారు. పదేళ్ల తర్వాత పట్టా రిజిస్ట్రేషన్లు వినియోగంలోకి వస్తాయని నిబంధనతో ప్రభుత్వం మోసగిస్తోందని విమర్శించారు.

దేవస్థానానికి వెండి వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి తెలంగాణ ప్రాంతం పందిళ్లపల్లి వాస్తవ్యులు అలవాల కళాసాగర్ – అనన్య దంపతులు, అలవాల జనార్దన్ – రాధ దంపతులు సాహితి 2.50 లక్షల విలువ గల రెండు వెండి సింహాలు స్వామి నిత్య కళ్యాణం సింహాసనానికి శనివారం విరాళంగా అందజేశారు. దాతలకు శేష వస్త్రాలు, ప్రసాదం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ధర్మకర్త లింగగిరి రాంబాబు, ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణచార్యులు అందజేశారు.

పిచ్చికుక్కల దాడిలో దూడలు మృతి

ప్రజాశక్తి - నందిగామ : పిచ్చి కుక్కల దాడిలో దూడలు మతి చెందాయి. శనివారం పదుల సంఖ్యలో లేగదూడలు మృత్యువాతపడ్డాయి. ఎవరికి చెప్పాలో అర్థం కాక పశువుల యజమానులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అనాసాగరంలో రెండు సంవత్సరాల కాలంలో పదుల సంఖ్యలో పిచ్చికుక్కలు లేక దూడలను పొట్టన పెట్టుకున్నాయి. అర్ధరాత్రులు అనాసాగరం గ్రామంలో పిచ్చికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి.

నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని ఏకేటిపి ఉన్నత పాఠశాలలో శనివారం హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సెక్రటరీ డాక్టర్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండి శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, సరైన దక్పథం, అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో మంచి మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. ఎవరైతే ప్రతిరోజూ ఆరు గంటలు ఇంటి వద్ద చదవరో వారు భవిష్యత్తులో 12 గంటలు పనిచేయాల్సి వస్తుందన్నారు. అందువల్ల శ్రద్ధగా చదువుకొని జీవితానికి సరైన బాట వేసుకోవాలని సూచించారు. పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచానికి మొట్టమొదటగా శాస్త్ర విజ్ఞానాన్ని అందించింది భారతదేశమేనన్నారు. జీరోను కనుగొన్నది, వైద్యశాస్త్రాన్ని ప్రపంచానికి అందించిన ఘనత మనదేనన్నారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు రాధిక, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శివ మాట్లాడారు. ముందుగా పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరిగిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి పోటీల్లో పాల్గొన్న 90 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.



మాట్లాడుతున్న మామిడి శ్రీనివాసరావు

మైలవరంలో రికార్డు సాధించాలి :ఎంపి నాని

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రాబోయే ఎన్నికల్లో మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సర్నాల తిరుపతిరావును గెలిపించి రికార్డు తిరగరాయాలని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని అన్నారు. రెడ్డిగూడెం మండల కేంద్రంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైలవరం స్థానికుడు, సామాన్య వ్యక్తి సర్నాల తిరుపతిరావు ప్రజలందరి అభిమానంతో టిడిపికి చెందిన అపర కుబేరుడిపై 15 – 25 వేల మెజార్టీతో విజయం సాధిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైట్సయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు అప్పిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ అప్పిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, పాల్గొన్నారు. అంతకుముందు నాగులూరు నుంచి రెడ్డిగూడెం వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు.

'పన్నులపై ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదు'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 39వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్, డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం జనసేన పశ్చిమ ఇన్ఛార్జ్ పోతిన మహేష్ పర్యటన ప్రారంభించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ మాట్లాడారు. ప్రజలందరూ కూడా జనసేన టిడిపికి మద్దతు ఇస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి పన్నులు వసూళ్ళ చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు. మంచి పాలన రావాలంటే టిడిపి, జనసేనలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంక నాగరాజు, రాజమల్లు సాయి, ఎస్ లలిత్ ఆర్యన్ జూపూడి సుధీర్ పాల్గొన్నారు

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - కంచికచర్ల : రోడ్డు ప్రమాదాల నివారణకు ఎసిపి ఆదేశాలతో రూరల్ సిఐ పి.చంద్రశేఖర్ అధ్వర్యంలో ఎస్ఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు, లైసెన్సు లేకుండా ప్రయాణించడం, నెంబరు ప్లేట్లు లేకుండా ప్రయాణించడం వంటి చట్టవ్యతిరేక విషయాలపై అవగాహన కల్పించారు.

పాఠశాలకు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ధర్మవరప్పాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి నూనావత్ వేంటేశ్వర్లు రూ.5 వేల విలువైన 20 కుర్చీలను శనివారం ప్రధానోపాధ్యాయిని కసుకుర్తి మంగ తాయరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిగా నూనావత్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు సౌకర్యార్థం కుర్చీలను అందజేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కుర్చీల బహూకరణ దాత నూనావత్ వేంకటేశ్వర్లును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మణిఉస్సేన్, నూనావత్ భగవాన్, నారాయణ, జ్వాలానాయక్, చందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - పెనుంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో అంకమ్మ ఆలయ వెండి తాపడము నిర్మాణానికి తుళ్ళూరు మండలం నెక్కలు గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీదీప్తి శనివారం రూ.10,120 లను విరాళంగా ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావుకు అందజేశారు. అనంతరం దాతలకు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు.

వైసిపి ప్రభుత్వంలోనే వేదాద్రి అభివృద్ధి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో రూ.76 లక్షలతో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం (ఆర్.బి.కె), వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగన్‌తోనే అన్నారు.


రైతు భర ఓసా కేంద్రం, క్లినిక్‌లు ప్రారంభించిన సామినేని ఉదయభాను

అడ్డగోలుగా వెంచర్లు

రెవెన్యూ అధికారులు పనితీరు మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతుంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారు. వ్యవసాయ భూములను ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్లగా వేసి కోట్లు దండుకుంటున్నారు. ఇదంతా చూస్తున్న పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

- అనుమతులు లేకపోయినా ప్లాట్లు
- కట్టడాల నిర్మాణాలకు సన్నాహాలు
- చక్రం తిప్పుతున్న రెవెన్యూ అధికారి

ప్రజాశక్తి- పెడన : సేకరించిన వివరాలు ప్రకారం పట్టణ శివారు పెడన నుండి బంటుమిల్లి వెళ్లే హైవే రోడ్డుకు ఆనుకుని ఆర్ఎస్ నెంబర్ 57/1లో 30 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఏడాది క్రితం ఈ భూమి విజయవాడలోని ఓ ప్రముఖ వైద్యశాల చెందినది. అయితే సంవత్సరం క్రితం ఒక బడా బాబు ఈ భూమిని కొన్నారు. అనంతరం దీనిలో గతేడాది వేసవిలో బుసక మట్టి అలాగే రబ్బిష్ తొలి రోడ్డు వేశారు. అంతేకాకుండా నాలుగు నెలల క్రితం ఈ రబ్బిష్ రోడ్ ను నలభై అడుగుల తారు రోడ్డుగా మార్చేశాడు. ఇదంతా చూస్తున్న పంచాయతీ కార్యదర్శి నాగరాజు మండల అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అధికారులు ఆదేశాల మేరకు ఈ భూమి వద్దకు వెళ్లి యజమానితో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టరాదని వివరించారు. దీంతో వీరిద్దరి మధ్య కొంత సేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే అప్పట్లో ఈ రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేశారు. ఇటీవల పంచాయతీ కార్యదర్శి సెలవులో ఉండడం గమనించి తెలుసుకున్న సదరుబడా బాబు వెంచర్లుగా ఫ్లాట్ల అమ్మకాలు జరిపినట్లు తెలుస్తోంది. కొనుగోలు చేసిన లబ్ధిదారులు మెరక చేసుకునేందుకు బుసక మట్టి తోలించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ముడా అధికారులు హుట హుటిన అక్కడ చేరుకున్నారు. బ ల్లిపర్రు గ్రామ విఆర్ఓని 57/1 ఈ సర్వే నంబర్లు ఎలాంటి కట్టడాలు, అమ్మకాలు జరగకుండా యజమానికి నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో విఆర్ఓ గణేష్ ఆర్ఎస్ నెంబరు సంబంధించిన యజమాని సమాచారం పంచాయతీ కార్యదర్శి అయిన భూమాదేవికి సమాచారం ఇచ్చారు. ఈ సమాచారాన్ని మచిలీపట్నం ముడ కార్యాలయానికి పంపించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా పెడన తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారి ఒకరికి భారీగా ముడుపులు అందినట్లు సమాచారం. అంతేకాకుండా తానే అన్ని చూసుకుంటూ వెంచర్లు వేసుకొని అనధికారికంగా అమ్ముకుని సొమ్ము చేసుకుని మార్గం కూడా అధికారి చెప్పినట్లు తెలుస్తోంది. అందువలన ఎలాంటి అనుమతులు లేకపోయినా ఫ్లాట్లో రూపంలో అమ్మకాలు చేసి కట్టడాలను ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారి స్పందించి ఈ అనాధికార అవుట్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



బల్లిపర్రు లో అనాదికరంగా వెంచర్‌లు



టిడిపికి రాజీనామా

ప్రజాశక్తి - గుడివాడ : టిడిపి సీనీయర్ ముస్లీం మైనార్టీ నాయకులు మహ్మద్ ఖాసీం(అబూ) టిడిపికి రాజీనామా చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం 4గంటలకు స్థానిక ముబారక్ సెంటర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావ(నాని) సమక్షంలో వైసిపిలోకి వెళ్ళుతున్నట్లు ఆయన తెలిపారు. తన రాజకీయ ఎదుగుదలకు కారణమైన పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జీలకు రుణపడి ఉంటానన్నారు.



చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె. శ్రీహరి అన్నారు. ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞానసదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులనుద్దేశించి మా ట్లాడారు. బాలికలు, మహిళల కొరకు అమలులో ఉన్న చట్టాలు, ఈవ్జింగ్, ర్యాగింగ్ వంటి అమానుష చర్యలకు చట్టప రమైన శిక్షలు తదితర అంశాలను వివరించారు. బాలురకు పలు సూచనలు చేసి క్రమశిక్షణతో కష్టపడి విద్య నభ్య సించాలన్నారు. హెచ్ ఎం సలోమి, న్యాయవాదుల పాల్గొన్నారు.

వీరమ్మ తిరునాళ్లలో రద్దీ





ప్రజాశక్తి ఉయ్యూరు : వీరమ్మ తల్లి తిరునాళ్ళకు శనివారం భక్తుల రద్దీ పెరిగింది. మరో రెండు రోజుల్లో తిరు నాళ్ళ ముగియ నున్న నేపథ్యంలో మొక్కుబడి తీర్చుకునేందుకు వివిధ ప్రాంతాల నుం చి భక్తులు తరలి వస్తున్నారు. చలువ కావిడిలు, పసుపుకుంకుమ, చీర సారె, గొర్రె పొటేళ్లతో డప్పువాయిద్యాల నడుమ సందడిగా వచ్చి ఆలయ పదక్షిణ చేసి అమ్మవా రిని దర్శించుకుం టున్నారు. తిరునాళ్ళలో చివరి ఆదివారం రోజున భక్తుల తాకిడి ఎక్కు వగా ఉంటుందని అంచనా కాగా అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం నుం చి రాత్రి వరకు భక్తులు తరలివచ్చి మొక్కుబడి తీర్చుకుంటారని భావిస్తున్నారు

భారీ అన్న సమారాధన : వీరమ్మ తిరునాళ్ల పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వేలాది మంది భక్తులకు అన్న సమారాధన చేశారు. తిరునాళ్లకు పలు ప్రాంతాలనుంచి వేలాది గా భక్తులు తరలిరాగా వారికి అన్న సమారాధన చేసి సేవలందిం చారు. దూర ప్రాంతా లనుంచి వచ్చిన భక్తులతో పాటు ఉయ్యూరు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తు లు అన్న ప్రసాదం స్వీకరించారు. పలుసంస్థలు పాల్గొని సేవలందించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-గన్నవరం : ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు శనివారం ప్రశాంతంగా మొదలయ్యాయి. వి కే ఆర్ కళాశాలలో 480 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 470 మంది వచ్చారు. 10 మంది గైర్హాజరయ్యారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గన్నవరం బస్టాండ్కు సమీపంలోని చైతన్య కళాశాలలో కూడా పరీక్ష జరిగింది.



విషయ కేంద్రీకృత అభ్యాసం భవిష్యత్తుకు సోపానం

- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె. రామమోహనరావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విషయ కేంద్రీకృత అభ్యాసం విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు సోపానమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపిఎస్‌సిహెచ్ఈ) వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె. రామమోహనరావు అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "యువత సాధికారత సాధించుటకు ఉన్నత విద్యలో వచ్చిన సంస్కరణలు" అంశంపై ప్రసంగించారు. విద్య,



మాట్లాడుతున్న కె.రామమోహనరావు

ఇంటర్న్షిప్, నైపుణ్య ధృవీకరణ, నైపుణ్య సహాయం వంటి విషయాలతో విద్యార్థి కేంద్రీకత అభ్యాసవం జరగాలనీ తద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చునని అన్నారు. అందుకొరకు ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ. ఉపాధి అంచనా (ఎంప్లాయబిలిటీ ఎసెస్మెంట్) పోర్టల్ apache.blackbucks.me అందుబాటులో ఉందని గుర్తుచేశారు. ఉన్నత విద్యను అభ్యసించే ప్రతీ విద్యార్థి ఈ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలనీ, ఇప్పటికే 11,838 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 11,150 మంది విద్యార్థులు మొదటి మెట్టును చేరుకున్నారన్నారు. విద్యార్థులకు తమ ఉపాధి నైపుణ్యాలను, ఉపాధి స్థానాలను మెరుగు పరచుకోవ డానికి సహాయం చేయడమే లక్ష్యంగా ఏ.పి.ఎస్ సి.హెచ్.ఈ. క్వాలిటీ ఏస్యూరెన్స్ సెల్ పనిచేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, పి.జి.సి.ఆర్.డి. డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్. ఆర్.వి. ప్రసాద్ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ఉద్యోగాలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : అర్హులైన అభ్యర్థులకు పిఎం కేంద్రీయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి తాత్కాలిక పద్ధతిన పనిచేయుట కు అర్హులైన అభ్యర్థులకు "వాక్ ఇన్ ఇంటర్వ్యూ" లు నిర్వహిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపల్ మహ్మద్ ఆసీఫ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గలిగిన ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 6వ తేదీన ఉదయం 8 గంటల నుండి 10 గంటల లోపు వారి దరఖాస్తులు రిజిష్టర్ చేయించుకోవాలని కోరారు. విద్యాలయలో పిజిటి ఇంగ్లీషు, హిందీ, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్ సైన్స్ పోస్టులకు, అలాగే టిజిటి ఇంగ్లీషు, హిందీ, సంస్కృతం, లెక్కలు, సైన్స్, సోషల్ సైన్స్, పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలగే ప్రాథమిక ఉపాధ్యాయులు (పి.ఆర్టీ), స్పొకెన్ ఇంగ్లీషు టీచర్, కంప్యూటర్ ఇశ్ స్ట్రక్టర్ , ఒకేషనల్/స్కిల్ టీచర్,స్పోర్ట్స్ కోచ్, యోగా ఇన్స్ స్ట్రక్టర్, కౌన్సిలర్, స్పెషల్ ఎడ్యుకేటర్, నర్స్, ఫారిన్ లాంగ్వేజస్ టీబర్ పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు వారి విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, జీరాక్స్ సర్టిఫికెట్లలో విద్యాలయ లో జరుగు ఇంటర్వ్యూలు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలల వెబ్‌సైట్ https://machilipatnam.kvs.ac.inను చూడాలని కోరారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు :కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రానున్న సాధారణ ఎన్నికలను సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి పి రాజా బాబు వెల్లడించారు.ఇందులో భాగంగా ఫిర్యాదుల పరిష్కారం, ఓటర్ల హెల్ప్ లైన్ కోసం జిల్లా ఉద్యాన అధికారి జె జ్యోతిని నోడల్ అధికారిగా నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల సందర్భంగా జాతీయ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్‌లో నమోదయ్యే ఫిర్యాదులను నోడల్ అధికారి సకాలంలో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు.అంతేకాకుండా 1950 ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ కు వచ్చిన టెలిఫోన్ కాల్స్ కూడా పరిష్కరించవలసి ఉంటుందన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి పెదపారుపూడి : ఆటలతో పాటు మానసిక ఒత్తిడి గురికాకుండా ఉండవచ్చని మనం వనం ఫౌండేషన్ అధ్యక్షుడు పెనుమతి శ్రీనివాసరావు అన్నారు. శనివారం పెదపారుపూడి మండలం భూషణ్ గో ళ్ళగ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుతో పాటు ఆటపాటలు కూడా ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ అయ్యే ఖర్చు ఫౌండేషన్ భరిస్తుందని ఆయన తెలిపారు.

మట్టి ఖర్చులకు సాయం

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి యానాదులు కాలనీకి చెందిన తుమ్మా ఓర్వమ్మ కిడ్నీ వ్యాధితో శనివారం మరణించింది. దహన సంస్కరణలు చేయడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ విషయాన్ని స్థానికులు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు తెలియజేయగా వెంటనే స్పందించిన తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆ కుటుంబాన్ని ఓదార్చి దహన సంస్కరణల నిమిత్తం రూ.5000 ఆమె కుమారుడు తుమ్మా అంకాలుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విలియం కేరి, యానాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు,తోట నరసింహనాయుడు, పాస్టర్ యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న శ్యామ్ కిషోర్‌నాయుడు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. జిల్లాలో శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణను ఆయన పరిశీలించారు. విజయవాడ లబ్బీపేటలోని ఫ్రిడ్జి కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలిరోజు పరీక్షకు జిల్లాలో 99 కేంద్రాల ద్వారా 35,068 మంది విద్యార్థులకుగాను 34,624 మంది హాజరయ్యారని, 444 మంది గైరుహాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ పరీక్షకు 824 మందికిగాను 776 మంది హాజరయ్యారని తెలిపారు. 48 మంది గైరుహాజరయ్యారన్నారు. ఐదు ఫ్లైయింగ్, 35 సిట్టింగ్ స్క్వాడ్ పరీక్షలను పరిశీలిస్తున్నాయని తెలిపారు.

IN THE COURT OF THE
XXI JUNIOR CIVIL JUDGE
CITY CIVIL COURT
AT : HYDERABAD
O.S. No. 5573 of 2022

Between :
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff

AND

Sri.M.Sanjeev Kumar,
...Defendant

To
Sri.M.Sanjeev Kumar, S/o.Kondayya, Aged Major, Occ: Civil Contractor, R/o. D.No.21-12-79, Indira Colony, Madhura nagar, Vijayawada, A.P-520011

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,24,202-24ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-03-2024.

In case of your failure to attend before the Court on **28-03-2024** at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village,
HYDERABAD-50.

IN THE COURT OF THE
II JUNIOR CIVIL JUDGE
CITY CIVIL COURT
AT : HYDERABAD
O.S. No. 2943 of 2021

Between :
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff

AND

Sri.N.N.V.Satyanarayana and another
...Defendant

To
1.Sri.N.N.V.Satyanarayana, S/o. Late. N.Subba Rao, Aged about 64 years, Occ:Business,
2. Smt.N.Lakshmi, W/o. N.N.V.Satya narayana, Aged about 53 years, Occ: Business,
(Both R/o. H.No. 11-13-15,16, 2nd Floor, Sammetavari Street, Vijayawada, A.P-520001)

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,53,270-46ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 27-03-2024.

In case of your failure to attend before the Court on **27-03-2024** at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village,
HYDERABAD-50.

గ్రామ పంచాయితీ కార్యాలయం-భావదేవరపల్లి

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2024 **తేది: 02-03-2024**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, భావదేవరపల్లి గ్రామ పంచాయితీ నందు 2024-25 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 07-03-2024 తేది ఉదయం గం. 10.30 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 3-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వాహణ (ఇద్దరు)	ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-
3.	పారిశుధ్య పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గ్రామ పంచాయితీలో గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ పి. మల్లిఖార్జునరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, భావదేవరపల్లి

గ్రామ పంచాయితీ కార్యాలయం-సంగమేశ్వరం

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2024 **తేది: 02-03-2024**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, సంగమేశ్వరం గ్రామ పంచాయితీ నందు 2024-25 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 07-03-2023 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వాహణ	ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ పి. మల్లిఖార్జునరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, సంగమేశ్వరం

గ్రామ పంచాయితీ కార్యాలయం-గణపేశ్వరం

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2024 **తేది: 02-03-2024**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, గణపేశ్వరం గ్రామ పంచాయితీ నందు 2024-25 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 06-03-2024 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ (ఇద్దరు)	ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ పి. మల్లిఖార్జునరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, గణపేశ్వరం

గ్రామ పంచాయితీ కార్యాలయం-పర్రచివర

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2024 **తేది: 02-03-2024**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, పర్రచివర గ్రామ పంచాయితీ నందు 2023-24 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 06-03-2023 తేది ఉదయం గం. 10.30 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 3-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వాహణ	ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-
3.	చేతిపంపుల రిపేరుపనులు నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ పి. మల్లిఖార్జునరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, పర్రచివర

గ్రామ పంచాయితీ కార్యాలయం-నంగేగడ్డ

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2024 **తేది: 02-03-2024**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, నంగేగడ్డ గ్రామ పంచాయితీ నందు 2024-25 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 11-03-2024 తేది ఉదయం గం. 10.30 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వాహణ	ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ పి. మల్లిఖార్జునరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, నంగేగడ్డ

గ్రామ పంచాయతీ కార్యాలయం - బుద్దవరం

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 47/2024 **తేది: 02-03-2024**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్దవరం గ్రామ పంచాయతీ పరిధిలో 2024-2025 సం. నకు 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్దతిపై సీల్డు టెండర్లును ది.05-03-2024వ తేదిన సోమవారం ఉదయం గం. 11.00 లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం॥ 11-30 లకు టెండర్ దారుల సమక్షమున పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ లేక వారి తరుపు అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. కావున సదరు టెండరులలో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండర్ ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరములు కొరకు గ్రామ పంచాయతీ కార్యాలయము పని వేళలయందు సంప్రదించి సమాచారము తెలుసుకోనవలయును.

వ.నెం	పని వివరములు	కావలసిన వ్యక్తులు సంఖ్య	టెండరు ధరావత్తు
1.	ప్రజారోగ్యం-పారిశుధ్యము నిర్వహణ పనులు నిర్వహించుట (ట్రాక్టర్ డ్రైవర్-2)	22	రూ. 1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ పనులు నిర్వహించుట	4	రూ. 1000/-
3.	వీధి దీపముల రిపేరులు మరియు నిర్వహణ పనులు నిర్వహించుట	1	రూ. 1000/-

నోట్:- 1) గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును. 2) గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3) 62 సం॥లు దాటిన వృద్ధుల టెండర్లు స్వీకరించబడవు.

సం// శ్రీ బి.సత్యబాబు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, బుద్దవరం

వత్సవాయి గ్రామపంచాయతీ కార్యాలయం

వత్సవాయి మండలం, కృష్ణాజిల్లా

టెండరు నోటీసు

తేది:02-03-2024

యన్‌టిఆర్ జిల్లా, వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామపంచాయతీ ఏరియాలో కాంట్రాక్టు పద్ధతిపై ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు మంచినీటి సరఫరా పనులు, వీధి దీపాల రిపేరు పనులు, శానిటేషన్ పనులు చేయుటకు గాను 7 మంది వ్యక్తులసేవలు వినియోగించుకొనుటకు గాను ది. 16-03-2024న ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు, సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. రాబడిన టెండర్లను హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహ్నం 3.00 గం.లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కావల్సిన వ్యక్తులు	కాలపరిమితి	డిపాజిట్
1.	మంచినీటి సరఫరా పనులు	4	1-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.5000/- అక్షరాల ఐదు వేల రూపాయలు
2.	వీధి దీపాల రిపేర్ పనులు	2		
3.	శానిటేషన్ పనులు	1		

నోట్ : 1) గతంలో అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.
3) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- భూక్యా సీతమ్మ
సర్పంచ్,
వత్సవాయి గ్రామపంచాయతీ

సం/- ఎస్‌కె.ఇమామ్‌సాహెబ్
పంచాయతీ కార్యదర్శి
వత్సవాయి గ్రామపంచాయతీ

చిట్టేల గ్రామపంచాయతీ కార్యాలయం

వత్సవాయి మండలం, కృష్ణాజిల్లా

టెండరు నోటీసు

తేది:02-03-2024

యన్‌టిఆర్ జిల్లా, వత్సవాయి మండలం, చిట్టేల గ్రామపంచాయతీ ఏరియాలో కాంట్రాక్టు పద్ధతిపై ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు మంచినీటి సరఫరా పనులు, వీధి దీపాల రిపేరు పనులు, శానిటేషన్ పనులు చేయుటకు గాను 3 వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు గాను ది. 15-03-2024న ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు, సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. రాబడిన టెండర్లను హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహ్నం 3.00 గం.లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కావల్సిన వ్యక్తులు	కాలపరిమితి	డిపాజిట్
1.	మంచినీటి సరఫరా పనులు	1	1-04-2024 నుండి 31-03-2025 వరకు	1000/- అక్షరాల ఒక వెయ్యి రూపాయలు
2.	వీధి దీపాల రిపేర్ పనులు	1		
3.	శానిటేషన్ పనులు	1		

నోట్ : 1) గతంలో అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.
3) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.

సం/- జాల కోటేశ్వరరావు
సర్పంచ్,
చిట్టేల గ్రామపంచాయతీ

సం/- ఎస్‌కె.ఇమామ్‌సాహెబ్
పంచాయతీ కార్యదర్శి
చిట్టేల గ్రామపంచాయతీ

క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వచ్చిన ఫారం 6, 7, 8 క్లెయిమ్‌లను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి స్పందన సమావేశపు మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం ఆర్వోలు ఏఈఆర్ఓ లతో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత జనవరి నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ అయిన తర్వాత ఇప్పటి వరకు జిల్లాలో 37,634 ఫారం 6,7, 8 దరఖాస్తులు అందాయన్నారు.అందులో 24,338 దరఖాస్తులను అంగీకరించామని, 2,929 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. పరిష్కరించాల్సిన ఇంకా 10,367 దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నాయని, వాటన్నిటిని కూడా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వివిధ వార్తాపత్రికల్లో ఓటర్ల జాబితాపై ప్రచురితమవుతున్న ప్రతికూల వార్తలపై స్పందించి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ ఇంకనూ కొనసాగుతున్న నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండి అర్హత కలిగిన వారు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, వైసీపీ, బిజెపి, టిడిపి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, బీఎస్పీ ప్రతినిధులు సిలార్ దాదా, పి గజేంద్రరావు, బి దాసు, అబ్దుల్ మతీన్, కొడాలి శర్మ, ఎస్ బాలాజీ, ఏడు నియోజకవర్గాల ఆర్వోలు, ఏఈఆర్వోలు, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపర్నెంట్ దుర్గా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక జగన్నాథపురంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సమక్షంలో నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కలిగిన వ్యక్తులనే దేవాలయ కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హిందూ మతానికి వ్యతిరేకమనే, తప్పుడు సంకేతాలను ప్రజల్లో కల్పించేలా ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కులాలు, మతాల మధ్య రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రతిపక్షాలు చేస్తున్నాయన్నారు. కమిటీ చైర్మన్ రాంబాబు, సభ్యులు వంగపండు బ్రహ్మాజీ, అంకెం ధనలక్ష్మి, దొండపాటి కష్ణారావు, మామిళ్ళపల్లి రమ్య రెడ్డి, గుమ్మడి నాగేంద్ర, తాడిపర్తి సునీతలు భాధ్యతలు చెపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు రావులకొల్లు సుబ్రమణ్యం, తోట శివాజీ, దారం ఏడుకొండలు, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన కమిటీ

పలుచోట్ల పోలింగ్ కేంద్రాల పరిశీలన



ఉయ్యూరులో...



చల్లపల్లిలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో డి రాజు శనివారం పరిశీలించారు. అడుసుమిల్లి గోపాలకష్ణయ్య, చెరకు రైతుల కళాశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలలో పోలింగ్‌కు సంబంధించిన పరిస్థితులను తహసీల్దార్ గురుమూర్తిరెడ్డితో కలసి పరిశీలించారు. రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి** : సార్వత్రిక ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహిస్తామని చల్లపల్లి సీఐ సీ.హెచ్.నాగప్రసాద్ అన్నారు. శనివారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పుచ్చగడ్డలో పోలింగ్ కేంద్రాన్ని సీఐ నాగప్రసాద్, ఎస్ఐ సీహెచ్.చినబాబుతో కలిసి పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న తహశీల్దార్ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 8వ తేదీన మహాశివరాత్రి నేపథ్యంలో మండల పరిధిలోని పాత ఎడ్లలంకలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద జరిగే మహాశివరాత్రి కార్యక్రమానికి సంబంధించి తాసిల్దార్ అనిల్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. కష్ణా నదిలో స్నానాలు ఆచరించే చోట ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లను ఫిషరీస్ అధికారులు పోలీసులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇతర ట్రాఫిక్ సమస్యలు రాకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల దైవదర్శనానికి క్యూలైన్లో ఏర్పాట్లు ఎండోమెంట్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలు వైద్య సౌకర్యాలు 108 వాహనం అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మరియా దేవి, ఎస్సై జి రమేష్ బాబు, ఆలయ ఈవో యార్లగడ్డ వాసు, ఫైర్ మత్స్యశాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ పాలెం సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

బచ్చుల అర్జునుడుకు ఘన నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు బచ్చుల అర్జునుడు లేని లోటు తీర్చలేనిదని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. అర్జునుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జునుడు చిత్రపటానికి వెంకట్రావ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బికేర్ వద్ద ఆశ్రమంలో వద్దులకు, అనాథ పిల్లలకు పళ్ళు అందచేసారు. యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కమిట్మెంట్ తో పనిచేసిన నాయకుడు బచ్చుల అని కొనియాడారు. గన్నవరం నియోజకవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధినేత ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టిన ఆయన అరాచక శక్తులకు భయపడక ఎదురొడ్డి నిలిచి పార్టీని నిలబెట్టారని ప్రశంసించారు. పదవుల కోసం ఆశపడకుండా పార్టీ పటిష్టత కోసం ఒక సైనికుడిలా పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడూ జస్థి వెంకటేశ్వరావు, బిసి నాయకులు దొంతు చిన్న, మోదుగుముడి సత్యనారాయణ, దయాల రాజేశ్వరావు, గొడ్డళ్ళా చినారావు, గుజ్జర్లపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** బచ్చుల అర్జునుడు ప్రథమ వర్ధంతిని అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జునుడు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి జిల్లాకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, బం డే రాఘవ, బచ్చు రఘునాథ్, గొ ళ్ళ సుబ్బయ్య, మేడికొండ విజయ్, దాసినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



గన్నవరంలో...



అవనిగడ్డలో...



శాస్త్రవేత్త అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న యాజమాన్యం

సిములింక్‌తో విద్యార్థులకు మంచి భవిష్యత్తు

- డిఆర్‌డిఓ శాస్త్రవేత్త డాక్టర్ పి.అనీల్‌కుమార్

ప్రజాశక్తి-ఉంగుటూరు : సర్క్యూట్ డిజైనింగ్,సిములింక్‌ను ఉపయోగించుకుని భవిష్యత్‌లో ఎఇ ద్వారా నూతన ఆలోచనలతో విద్యార్థులు వివిధ రంగాలలో ముందుకు వెళ్ళడానికి సహకరిస్తుందని డిఆర్‌డిఓ శాస్త్రవేత్త డాక్టర్ పి అనీల్ కుమార్ అన్నారు. శనివారం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగం వారు తృతీయ సంవత్సరం విద్యార్థులకు మ్యాట్ లాబ్ సిములింక్ ఉపయోగాలను వివరించేందుకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ డిఆర్ డిఓ శాస్త్రవేత్త డాక్టర్ పి అనీల్ కుమార్ మాట్లాడుతూ మ్యాట్‌లాబ్ సిములింక్ లాంటి పరికరాలను వినియోగించే విధానం అలవడితే మంచి భవిష్యత్తు ఉంటుందని, అందరూ బాధ్యతతో వినియోగించడం నేర్చుకోవాలని వివరించారు. ఈసిఈ విభాగం అధిపతి బి నాంచారయ్య, కళాశాల డీన్ అకాడమిక్ డాక్టర్ సి హెచ్ శాంతిరాణి, ప్రిన్సిపాల్ జె వి కె ఎస్ వి ప్రసాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కుర్రా రాజశేఖరరావు, చైర్మన్ సుంకర రామబ్రహ్మం, వర్క్ షాప్ కో ఆర్డినేటర్ ఎ శ్యామ్ కుమార్ తదితరులు ఈ వర్క్ షాప్ ప్రాముఖ్యత గురించి వివరించారు.

'విద్యావికాస్'లో ఎకో క్లబ్ నిర్వహణ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక బైపాస్‌రోడ్డులోని విద్యావికాస్ పాఠశాలను రాష్ట్ర నేషనల్ గ్రీన్ కార్ప్ డైరెక్టర్ పి.స్రవంతి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పదవ తరగతి విద్యార్థులకు ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భం పాఠశాలలో ఉన్న పచ్చని చెట్లతో ఉన్న ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కో-ఆర్డినేటర్ కె.అన్నపూర్ణ, పాఠశాల డైరెక్టర్లు ముప్పాల సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావు, పాఠశాల సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

పెనమలూరు : కార్మిక సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగు రమేష్‌కు సిఐటియు నాయకులు, కార్మికులు కలసి శనివారం వినతిపత్రం అందించారు. స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు ఎలవెన్సులు వెంటనే చెల్లించాలని ఆదేశించారు.అలాగే తాడిగడ మున్సిపాలిటీ ఐద్వా మహిళా సంఘం మహిళలు తాడిగడప కార్మిక నగర్1లో అమ్మవారి గుడి ముందు ఉన్న ఖాళీ స్థలంలో బీసీలకు పేద కుటుంబాలలో పిల్లల వివాహం జరుపుకోవడానికి కళ్యాణ మండపం కట్టించాలని మంత్రికి అర్జీ అందించారు. స్పందించిన ఆయన సర్వే చేసి తిరిగిన తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప మున్సిపల్ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, తాడిగడప మున్సిపాలిటీ కార్యదర్శి మధిర ఏడుకొండలు, మున్సిపాలిటీ కోశాధికారి సూపర్ రత్తాలు డాడీ, తాడిగడప మున్సిపల్ సిఐటియు ఉపాధ్యక్షురాలు మేరీ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు సహాయ కార్యదర్శి జోజి తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు



రోడ్డును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు

రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 32 వ డివిజన్ రామలింగేశ్వర పేటలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన క్రాస్ రోడ్లను కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణితో కలిసి శనివారం ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రారంభించారు. అనంతరం రూ.38.86 లక్షల వ్యయంతో రామలింగేశ్వరపేట మెయిన్ రోడ్డు నుంచి బిస్మిల్లా చికెన్ సెంటర్ వరకు రోడ్డుకిరువైపులా చేపట్టిన పేవర్ బ్లాక్స్ పనులకు భూమిపూజ నిర్వహించారు. గత ప్రభుత్వంలో డివిజన్లో ఎటు చూసినా సమస్యలే కనపడేవని.. ఈ ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డివిజన్లో అక్షరాల రూ. 12 కోట్ల మేర అభివద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రధానంగా రహదారుల నిర్మాణంపై దష్టి సారించి.. రూ. 8.16 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతంలో 8.28 కి.మీ. మేర రోడ్లను నిర్మించుకున్నట్లు వివరించారు.లోటస్ ప్రాంతాన్ని.. రూ. 6 కోట్ల నిధులతో మోడల్ ప్రాంతంగా తీర్చిదద్దడం జరిగిందన్నారు. రూ. 40 లక్షలతో ఆర్చ్ రోడ్డును, రూ. 15.35 లక్షలతో శానిటరీ ఇన్స్ పెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నట్లు గుర్తుచేశారు. రూ. 1.05 కోట్ల వ్యయంతో నిర్మించుకున్న అయోధ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్.. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. రూ. 17 లక్షల వ్యయంతో చేపట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ అభివద్ధి పనులు తుదిశకు చేరుకోగా.. వారం రోజుల్లో ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, ఏఈ నాగరాజు, కార్పొరేటర్ చన్నగిరి రామ్మోహన్ రావు, నాయకులు గుండె సుందర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పోలో ఎఫ్25ప్రో ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్మార్ట్ ఫోన్లలో అగ్రగామిగా ఉన్న ఒప్పో ఆధ్వర్యంలో ఎఫ్25 ప్రో 5జీ స్మార్ట్‌ఫోన్‌ను నూతన టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఒప్పో రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎస్.రావు తెలిపారు. నగరంలోనో ఒప్పో షోరూమ్ నందు నూతన ఫోన్ల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ అందుబాటు ధరల్లో రు. 23,999లు, అలాగే 256 జివి ఫోన్ రు. 25,999లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈస్మార్ట్ ఫోన్ కొత్త లావా రెడ్ కలర్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. దీని ముందు వెనుక షఉటర్‌లలో 4కె వీడియో రికార్డింగ్ ప్రత్యేకత అని, వెనుక ట్రిపుల్ కెమేరా సెటప్ ఉంటుందని తెలిపారు. వేగంగా ఛార్జింగ్ బ్యాటరీతో ఐపి 65 రేటింగ్‌ను కలిగిఉందని తెలిపారు.

దంత సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి ఒక్కరికీ దంత సంరక్షణ, మంచి పోషకాహారంపై అవగాహన కల్పించే విధంగా కోల్గేట్, బ్రైట్ స్మైల్స్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బ్రైట్ స్మైల్స్ నిర్వాహకులు ఎం.రాజేష్ తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రైట్ ఫ్యూచర్స్ ప్రోగ్రామ్ ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ 171 మంది మిలియన్ల పిల్లలకు అవగాహన కల్పించి దంత సంరక్షణ పట్ల తెలియచేసినట్లు తెలిపారు. వీటితో పాటుగా మౌఖిక సంరక్షణ అలవాట్లు, ఆరోగ్యానికి మంచి పోషకాహారం, పోగాకు నివారణ అంశాలపై విస్రృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమం నిరాటంకంగా 2025 వరకు చేయనున్నట్లు తెలిపారు.

'సెంట్రల్' ప్రజల ఆకాంక్ష

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఫిబ్రవరి 22 నుండి 27వ తేదీ వరకు "సిపిఎం జన శంఖారావం' జరిగింది. దీనిలో భాగంగా సిపిఎం నేతలు ఆరు రోజులపాటు పాదయాత్ర నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాయకాపురం ప్రకాష్‌నగర్ సెంటరులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముగింపు కార్యక్రమం బీసెంట్ రోడ్ అన్సారీపార్క్ వద్ద జరిగింది. ఈపాదయాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు నేతృత్వం వహించారు. ఆయనకు పలుచోట్ల ప్రజలు పూల దండలు వేసి, పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. సిపిఎం శ్రేణులు కరపత్రాలను పంచుతూ ముందుకు సాగాయి. వివిధ వర్గాల ప్రజల నుంచి పాదయాత్రకు విశేష స్పందన లభించింది. సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కూడా మద్దతు పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈనేపథ్యంలో సెంట్రల్ నియోజకవర్గ ప్రజల తమ ఆకాంక్షలను, సమైస్యలను పాదయాత్ర దృష్టికి తీసుకొచ్చారు. తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కాల్వగట్లపై ఉన్న ఇళ్లను తొలగించేందుకు పాలకులు ప్రయత్నించార. సిపిఎం పోరాడి ఇళ్ల తొలగింపును నిలుపుదల చేయించగలిగింది. అప్పుడు వైసిపి పాలకులు వాటికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని విస్మరించారు. సెంట్రల్ నియోజకవర్గంలోని పేదలకు నగరానికి 20-30 కిలో మీటర్ల దూరంలో ఉన్న నున్న, కొండపావులూరు తదితర ప్రాంతాల్లో జగనన్న ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఎక్కడో కొండలు, గుట్టల మధ్య ఇచ్చిన ఆ స్థలాలను కూడా ఇప్పటికీ లబ్ధిదారులందరికీ చూపలేదు. లబ్ధిదారులకు ఇళు కట్టించి ఇవ్వలేదు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్న సమయంలో ఆ స్థలాల రిజిస్ట్రేషన్ అంటూ వైసిపి నేతలు హడావుడి చేస్తున్నారు. కానీ ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉన్న వాంబేకాలనీలోని 57 ఎకరాల డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలన్న ఆలోచనే చేయలేదు. అంతేగాక కబేళా ఏర్పాటు పేరుతో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం మాత్రం చేస్తున్నారు.

వీక్షణం

అందువల్ల సుదూరంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం కాకుండా డిస్నీల్యాండ్ స్థలాన్ని ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఆ స్థలాలకు పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయాలని, కబేళాను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే లక్షలాది మంది నివాసం ఉంటున్న సింగ్‌నగర్ ప్రాంతానికి మరో ఫ్లైవోవర్ నిర్మించాలనే ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆకాంక్ష సహేతుకమైనదే. నిత్యం నూజివీడు రోడ్డులో వేలాది వాహనాలకుతోడు సింగ్‌నగర్, పాయకాపురం, వాంబేకాలనీ, ప్రకాష్‌నగర్, శాంతినగర్, కండ్రిక, న్యూరాజరాజేశ్వరిపేట ప్రాంతాల వాసులు కూడా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ప్రస్తుతం ఉన్న ఫ్లైవోవర్‌పై తరచూ ట్రాఫిక్ స్తంభించిపోతోంది. నగరంలోకి అడుగుపెట్టాలంటే చాలా సమయం తీసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే మరోఫ్లైవోవర్‌ను ప్రజలు కోరుకుంటున్నారు. మరోవైపు మధురానగర్ రైల్వే స్టేషన్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ఆరేళ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయింది. బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం వల్ల కనీసం ఆటోలు కూడా తిరగకపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిపడుతున్నారు. రైల్వే లైన్లు ఉన్న ఈ ప్రాంతంలో ఇంకా పలు ఆర్‌ఒబిలు, ఆర్‌యుబిలను ప్రజలు కోరుకుంటున్నారు. గుణదల ప్రాంతంలో దశాబ్దాల తరబడి ఫ్లైవోవర్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. దీనిని పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. దీనిని వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్ ఎప్పడి నుండో వినిపిస్తోంది. వాంబేకాలనీ ప్రాంతంలోని ప్రభుత్వ అపార్ట్‌మెంట్లలోని గృహాలు దెబ్బతింటున్నాయి. స్లాబుల పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. వాటికి డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం, పైపులు పగిలిపోవడంతో మురుగునీరు ఎక్కడకక్కడే నిలిచిపోతోంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మంచినీటి ట్యాంకులు పగిలిపోవడంతో ప్రజలకు సరిగా నీరందడంలేదు. ఆ గృహాలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పట్టాల సమస్య కూడా ప్రజలను వెన్నాడుతోంది. సింగ్‌నగర్, వాంబేకాలనీ, పాయకాపురం, కండ్రిక, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల ముఠాలు పెరిగిపోయి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అండగా ఉంటూ నిత్యం వారి సమస్యల పరిష్కారానికి పోరాడే నేతలను వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పంపాల్సిన అవసరం ఉంది. డబ్బులు, తాయిలాలను నమ్ముకోకుండా కేవలం ప్రజలనే నమ్ముకున్న నేతలతోనే సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది. విజయవాడ నగరంలో కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది.

- ఎం.బి.నాథన్

రాష్ట్రాన్ని వంచించిన బిజెపి, వైసిపిలను ఓడించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : నీతివంతమైన రాజకీయాలతో దేశ సమైక్యత కోసం ప్రజలకు అండగా నిలిచే సిపిఎం వామపక్షాలను బలపరచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. శనివారం సింగ్‌నగర్ కృష్ణ హోటల్ సెంటర్ 60వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఎన్నెళ్లయినా, ఎన్ని ప్రభుత్వాలు మారినా విజయవాడ పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడకు ఒక పరిశ్రమ లేదు ఐటీ రంగం లేదు అని అన్నారు. రాజధాని అమరావతి లేదని, పదిమందికి ఉపాధి చూపే ఒక సంస్థను కూడా పెట్టలేదని మండిపడ్డారు. యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాల దేశ విదేశాలకు పోవాల్సిందేనా అని ప్రశ్నించారు. నగరంలో సరైన బైపాస్ రోడ్లు లేవు ట్రాఫిక్‌కు రద్దు తగ్గించే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల్లేవు, సగంలో పునాదులతో ఆగిపోయిన బ్రిడ్జిలే దర్శనమిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ట్రాఫిక్ ఒక నరకం అన్నారు. విభజన చట్టంలో పెట్టిన విజయవాడ మెట్రో ఊసే లేదన్నారు. మనస్వశక్తితో నిర్మించుకున్న ఆటోనగర్‌ను మింగేస్తున్నారన్నారు. దాని గురించి మాట్లాడే ఒక ఎంఎల్‌ఎ లేకపోవడం దారుణమన్నారు. నగరంలో వ్యాపారాలు సర్వనాశనమయ్యాన్నారు. భవన నిర్మాణరంగం కుదేలైందని రవాణా రంగం సంక్షోభంలో కోల్పోయిందని కార్పొరేటర్‌గా గెలిచి సుపరిపాలనంటే ఏమిటో కమ్యూనిస్టులు చూపించరున్నారు. టిడిపి వైసిపి పాలనలో శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు మంత్రులుగా పదవులు వెలగబెట్టడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. చెత్త పన్ను నీటి పన్ను కరెంటు ఛార్జీలు ఒకటేమి సర్వం పెంచేశారు. అన్ని తరగతుల వారిని కష్టాల్లో నెట్టేశారు. కేంద్రంతో పోరాడాల్సింది పోయి కుమ్మక్కయ్యారన్నారు. పేదవాడు నివసించడం కోసం ఇళ్ల స్థలాలు పేదవాడు ఇల్లు కట్టడం కోసం ఇసుక తోలుకుంటే వెంటనే ఎమ్మెల్యేల అనుచరులను పంపించి వారి దగ్గర నుండి లంచాలు వసూలు చేస్తున్నారని టిక్కో ఇల్లు ఇప్పిస్తామని చెప్పి ఎంతో మంది దగ్గర డబ్బులు వసూలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ నగర కార్యదర్శి బి.రమణరావు, నగర, స్థానిక నాయకులు కె.దుర్గారావు, నిజాముద్దీన్, పిఎస్ఎన్ మూర్తి, ఎస్‌కె పేరు, ఎం.బాబూరావు, కె.ఓంకార్ కె.రంగస్వామి, ఎస్.అప్పన్న, చంద్రమణి, తదితరులు పాల్గొన్నారు. 61, 64వ డివిజన్లలో ఇంటింటి కరపత్రాలు పంపిణీ చేశారు.




ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతున్న బాబూరావు

శామ్‌సంగ్ గెలాక్సీ ఏ15 కొత్త వేరియంట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్ కంపెనీ శామ్‌సంగ్ ఆధ్వర్యంలో గెలాక్సీ ఏ15 స్మార్ట్‌ఫోన్‌ను సరికొత్త వేరియంట్‌తో మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు శాంసంగ్ ఏరియా మేనేజర్ ఎం.ఎస్.ఆర్. ప్రసాద్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని శాంసంగ్ స్టోర్ నందు నూతన ఉత్పత్తుల పరిచయ కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంసంగ్ కొత్త వేరియంట్ 6జీబీ ప్లస్, 128 జీబీ శాంసంగ్ గెలాక్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇది రు. 16,499ల ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. కొత్త స్టోరేజ్ వేరియంట్ జోడింపు శాంసంగ్ గెలాక్సీ ఏ15 జీబీ కొనుగోలు చేయాలని ఎదురుచూస్తున్న వినియోగదారులు మరిన్ని ఎంపిక అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఈస్మార్ట్‌ఫోన్ ప్రస్తుతం 8జీబీ ప్లస్, 256 జీబీ , స్టోరేజ్ వేరియంట్లలో లభ్యమవుతుందని తెలిపారు.ఇది బ్లూ బ్లాక్, బ్లూ లైట్ బ్లూ అనే మూడు ఆహ్లాదరకమైన రంగులలో లభిస్తుందని తెలిపారు.

బండి హిమాన్షుకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన బండి ఉదయ్ కుమార్, తల్లి ప్రియాంక కుమారుడు మూడు సంవత్సరాల బండి హిమాన్షుకు ఇప్పటివరకు మూడు అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక సభ్యులు సామినేని ఉదయభాను అవార్డు అందుకున్న హిమాన్షు, బాలుడు తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా బాలుడి ప్రతిభను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. గత నెల 22 న తెలుగు బుక్ ఆఫ్ రికార్డు వచ్చిందన్నారు. ఈ అవార్డు 60 తెలుగు సంవత్సరాలను 50 సెకండ్లలో, స్టేట్ అండ్ క్యాపిటల్స్‌ను 37 సెకండ్లలో చెప్పడం ద్వారా ఆ వీడియోలను స్టాఫ్ వాచ్‌తో షూట్ చేసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారికి పంపినందున వారు ఆ వీడియోను అర్హతగా ధ్రువీకరించి అవార్డును అందజేశారన్నారు. 40 రైమ్స్ 10 నిమిషాల్లో చెప్పడం ద్వారా ఈ అవార్డు లభించింది.



తర్వాత మూడు సంవత్సరాల వయసులో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌కి సెలెక్ట్ అయ్యాడన్నారు. వెజిటేబుల్స్, వెహికల్స్, ఫ్రూట్స్, బర్డ్స్, అనిమల్స్ ఇలాంటి వాటి పేర్లను గుర్తించడం అతి తక్కువ సమయంలో ఎక్కువ వాటిని గుర్తించడం ద్వారా ఈ అవార్డు లభించింది. మొత్తం మూడు అవార్డులను సొంతం చేసుకున్నాడు. బండి హిమాన్షు మూడున్నర సంవత్సరాల వయసులోనే ఇవేకాక ఇంకా జాతీయగీతం, వందేమాతరం, తెలుగు నెలలు ఇంకా ఇలాంటివి చాలా సునాయాసంగా చెప్తాడు.